# ಕರ್ನಾಟಕ ಪ್ರೌಢಶಿಕ್ಷಣ ಪರೀಕ್ಷಾ ಮಂಡಳಿ

ಮಲ್ಲೇಶ್ವರಂ, ಬೆಂಗಳೂರು–560003.

# KARNATAKA SECONDARY EDUCATION EXAMINATION BOARD

Malleshwaram, Bengaluru – 560003.

## 2021-22 ಸಾಲಿನ ಮಾದರಿ ಪ್ರಶ್ನೆ ಪತ್ರಿಕೆ – 1

**ವಿಷಯ : ಪ್ರಥಮ ಭಾಷೆ – ತೆಲುಗು** — **ವಿಷಯ ಸಂಕೇತ : 04-L**

**ಅವಧಿ : 3 ಗಂಟೆ 15 ನಿಮಿಷ** — **ಗರಿಷ್ಠ ಅಂಕಗಳು : 100**

**ಶಾಲಾ ಅಭ್ಯರ್ಥಿಗಳಿಗೆ**

---

విద్యార్థులకు సాధారణ సూచనలు :

1. ఈ ప్రశ్నపత్రిక 45 లక్ష్యాత్మక మరియు విషయాత్మక ప్రశ్నలు కల్గియున్నవి.

2. ఈ ప్రశ్నపత్రికను రివర్స్ జాకెట్‌తో సీల్ చేయడమైనది. పరీక్ష ప్రారంభ సమయం కాగానే ప్రశ్నపత్రిక కుడివైపున చింపి తెరువవలెను. ప్రశ్నపత్రికలోని పుటలన్నియూ సరిగ్గావున్నాయా అని పరీక్షించండి.

3. లక్ష్యాత్మక మరియు విషయాత్మక విధానపు ప్రశ్నలకు ఎదురుగా ఇవ్వబడిన సూచనలను అనుసరించండి.

4. కుడివైపు మార్జిన్‌లో ఇవ్వబడిన అంకెలు ప్రశ్నలకు కేటాయించబడిన గరిష్ఠ అంకములు/మార్కులను సూచించును.

5. ప్రశ్నపత్రికను జవాబు రాయుటకు కేటాయించిన గరిష్ఠ సమయాన్ని ప్రశ్నపత్రిక పైభాగంలో సూచించడమైనది. అందులో ప్రశ్నపత్రిక చదవటానికి కేటాయించిన 15 నిమిషాల సమయం కూడా కల్గియున్నది.

**I.** కింది ప్రశ్నలకు దిగువన నాలుగు జవాబులు ఇవ్వబడినవి వాటిలో సరియైన జవాబును క్రమాక్షరముతో పాటు రాయండి. **6 × 1 = 6**

1. శివాలయం – ఇది ఈ సంధియగును.

   A. గుణసంధి B. సవర్ణదీర్ఘ సంధి

   C. యణాదేశసంధి D. అకార సంధి

2. పుణ్యకాలం – ఇది ఈ సమాసమగును.

   A. బహువ్రీహి సమాసం

   B. ద్వంద్వసమాసం

   C. కర్మధారయ సమాసం

   D. ద్విగు సమాసం

3. రాధేయుడు – వ్యుత్పత్త్యర్థాన్ని రాయండి.

   A. రాధయొక్క తనయుడు

   B. తోడబుట్టినవాడు

   C. యుద్ధమునందు స్థిరముగా నిలుచువాడు

   D. రాధచేత పెంచ బడినవాడు

4. నీలము, ఎరపు, తెలుపు, విషము ఇందలి గుంపుకు చెందని పదాన్ని గుర్తించండి.

   A. ఎరుపు B. విషము

   C. తెలుపు D. నీలము

5. రత్నాకరం – ఈ పదానికి అర్థం :

   A. కాలువ B. బావి

   C. సముద్రం D. చెరుపు

6. డు, ము, వు, లు – ఇవి ఈ విభక్తికి చెందిన ప్రత్యయాలు :

   A. ప్రథమా B. ద్వితీయా

   C. తృతీయ D. చతుర్థీ

**II.** కింది వాటికి పదసంబంధాలను రాయండి. **4 × 1 = 4**

7. శుభం × అశుభం : : జీవి × .................

8. భోజనము : బోనము : : విషము : .................

9. ఇంతి = స్త్రీ : : అంబరము = .................

10. య, వ, ర, లు – యణ్ణులు : : ఐ, ఔ, లు – .................

**III.** కింది ప్రశ్నలకు ఒక వాక్యములో జవాబులు రాయండి. **7 × 1 = 7**

11. కల్పన జన్మ స్థలమేది?

12. ఏయే చికిత్సలో రైతు నేర్చిరి?

13. కన్నడంలో సామెతను ఏమంటారు?

14. తండ్రికోసం తన యవ్వనాన్నే ధారపోసినదెవరు?

15. రాయల ఆస్థానం పేరేమిటి?

16. కుంభకర్ణుడు దేనిపై వచ్చాడు?

17. కణ్వుడు ఏ పాశాన్ని తెంచుకో లేక పోయాడు?

**IV.** క్రింది ప్రశ్నలకు ముడు లేదా నాలుగు వాక్యాలలో జవాబులు రాయండి : **10 × 2 = 20**

18. చులకనైన వస్తువులేవి?

19. త్రిజట వేరొక చోట నిద్రించడానికి గల కారణమేమిటి?

20. శకుంతల భర్త ఎవరు? ఆమె పెంపుడు తండ్రి పేరేమి ?

21. పాండవాంగన ఎలా బాధ పడాలని కర్ణుడు ఆశిస్తాడు?

22. కల్పన అమెరికాలో ఏయే విశ్వవిద్యాలయాలలో చదివింది?

23. రైతుకున్న వినోదాలను తెల్పండి?

24. అరిస్టాటల్ దేనికి ప్రఖ్యాతి చెందాడు?

25. కంబార ఏయే ఊళ్ళలో ఉపన్యాసక వృత్తిని చేశాడు?

26. పెద్దల మాట 'చద్దిమూట' అని ఎందుకంటారు ?

27. పెద్ద తండ్రి ఇంటిలో పాండువులు ఎలా మెలిగారు ?

**V.** కింది కవుల కాలము, బిరుదము మరియు రచనలను తెల్పండి. **$2 \times 3 = 6$**

28. అనంతామాత్యుడు

29. డా॥ అంతటి నరసింహం

**VI.** కింది పద్యపాదమునకు గణవిభజన చేసి, యతిని గుర్తించి ఏ పద్య పాదమో తెలుపుము. **$1 \times 3 = 3$**

30. చదువు నిరర్థకంబు గుణసంయుతు లెవ్వరు మెచ్చరెచ్చటం.

**VII.** కింది వాక్యమునందలి అలంకారమును వివరించండి. **$1 \times 3 = 3$**

31. అయ్యనిమిషనది రత్నాకరమున కేగెడు భంగిన్.

**VIII.** కింది సామెతలలో ఒక దానిని వివరించండి. **$1 \times 3 = 3$**

32. తప్పులెన్నువారు తమ తప్పు లెరుగరు

లేదా

కంచుమ్రోగునట్లు కనకంబు మ్రోగునా ?

**IX.** కింది వానికి సందర్భములను వివరించండి : **$6 \times 3 = 18$**

33. పటు దుష్టభాషల వర్జింప వలదు

34. 'నేబోదు' నంచు గన్నీరు నించు

35. మీ గమనంబు నామది ప్రియంబైతోప దెబ్బంగులన్

36. సన్మాన వేదిక సంతాప వేదికగా మారింది.

37. ఈ రెండు సంకలనాలు ఆయనలోని దేశీయతకు ఉత్కృష్ట ఉదాహరణలు.

38. తెలుగు సీమలోని రైతు జీవతం విశిష్టమైనది.

**X.** కింది పద్యాన్నికి సారాంశాన్ని రాయండి. **1 × 4 = 4**

**39.** ఓహో కృషీవల ! ఓకష్ట జీవి !
పడదున్నివేయుమా పల్లేరు పొదలు !
పరికించి తీయుమా మెరక పల్లములు !
పండించి పోయుమా గుండె పండుగలు!

**XI.** కింది పద్యమును పాదభంగం లేకుండా రాయండి : **1 × 4 = 4**

**40.** తనకున్ గాని . . . . . . . . . . . . . . . . .
. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .
. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .
. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .యీశాన సోమేశ్వరా!

లేదా

ఆపదలందు ధైర్యగుణ . . . . . . . . . . . . . . . . . . . . . . . .
. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .
. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .
. . . . . . . . . . . . . . . . . . . . . . ప్రకృతి సిద్ధ గుణంబుల సజ్జనాళికిన్!

**XII.** కింది ప్రశ్నలలో ఏవేని రెండు ప్రశ్నలకు ఎనిమిది లేదా పది వాక్యములలో జవాబులు రాయండి : **2 × 4 = 8**

**41.** అదృష్టవంతుల కాపదలు సంపదలుగనే పరిణమించును గదా దీనిని వివరించండి ?

లేదా

నాగలోకంలో భీమునికి కల్గిన సత్కారాన్ని వివరించండి ?

**42.** ఆపద నుంచి గట్టెక్కిన ఇంద్రుడు మనశ్శాంతిని పొందిన విధమెలాంటిది?

లేదా

ఇంద్రసభలోనికి ప్రవేశించిన వజ్రనాభుని దౌష్ట్యాలను వివరించండి ?

**XIII.** కింది గద్యాన్ని చదివి దిగువన యిచ్చిన ప్రశ్నలకు సరియైన జవాబులను రాయండి : **1 × 4 = 4**

**43.** భారతదేశంలో మూకీ సినిమాల నిర్మాణానికి శ్రీకారం చుట్టినవారు దాదా సాహేబ్ ఫాల్కె **1913**లో రాజాహరిశ్చంద్రను అయన నిర్మించారు. అటు తర్వాత అయన నిర్మించిన ఎన్నో మూకీలు వెలుగు చూశాయి. మొట్టమొదట టాకీ చిత్రాన్ని నిర్మించినవారు అద్దిశిన్ ఇరాని. ఆ చిత్రం పేరు ఆలమ్ ఆరా(**1931**) అటు తర్వాత స్టూడియోల పెద్ద పెద్ద సినిమా నిర్మాత సంస్థలు ప్రారంభం కావడంతో పాటు ప్రాంతీయ భాషలలో సినిమాలు ఎక్కువగా వచ్చాయి. సత్యజితరాయ్ లాంటి ప్రసిద్ధ దర్శకులు భారతీయ చలనచిత్ర నిర్మాణ ప్రతిభను ప్రపంచానికి చాటారు. దక్షిణాది రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ ఈ నాడు చిత్రనిర్మాణంలో దేశంలోనే అగ్రగామి రాష్ట్రాల్లో ఒకటిగా పేరు తెచ్చుకుంది.

తెలుగు భాషలో మొదటి మూకీ సినిమా **'భీష్మ ప్రతిజ్ఞ'**ను **1922**లో ఆర్. ఎస్. ప్రకాశ్ నిర్మించారు. ఆంధ్రప్రదేశ్‌లోనే నిర్మించిన తొలి మూకీ చిత్రం భక్తమార్కండేయ. **1926**లో పుల్లయ్య కాకినాడలో ఈ చిత్రాన్ని నిర్మించారు. తొలి తెలుగు టాకీ భక్తప్రహ్లాదను హెచ్. ఎం. రెడ్డి నిర్మించారు. **1960** నుండి తెలుగు చలనచిత్ర పరిశ్రమ వ్యాపారస్థాయిని అందుకుంది.

ప్రశ్నలు :

(a) తెలుగు భాషలో మొదటి మూకీ సినిమాఏది ?

(b) భారతదేశంలో మూకీ సినిమాల నిర్మాణానికి శ్రీకారం చుట్టినవారు ఎవరు ?

**XIV.** కింది వానిలో ఒకదానికి లేఖ రాయండి. **1 × 5 = 5**

**44.** నీవు చూచిన విహారయాత్ర విశేషాలను వివరిస్తూ మిత్రునికి లేఖ.

లేదా

మీ ఊరికి బస్సు సదుపాయం కల్పించమని కోరుతూ రవాణా శాఖ అధికారికి లేఖ.

**XV.** కింది వానిలో ఒక దానికి **15** వాక్యాలకు మించకుండా వ్యాసమును రాయండి : **1 × 5 = 5**

**45.** వార్తా పత్రికలు.

లేదా

ఉగ్రవాదం – నిర్మూలన